


# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

**OCTOBER - 2009**

సంవత్సర చందా రూ. 50/-

# బైబిల్ లెక్చర్ షిప్

## Bible Lectureship, Kakinada

| | | |
|---|---|---|
| సమయం | : | 2009 డిశంబరు 1-4 వ తేదీవరకు<br>ఉదయం 10:00 గంటలకు,<br>మధ్యాహ్నం 3:00గంటలకు<br>సాయంత్రం 6:00 గంటలకు |
| స్థలము | : | సత్యవాణి-క్రీస్తుసంఘము<br>7-9-35 సాంబమూర్తి వీధి<br>కుళాయి చెర్వుఎదురుగా<br>కాకినాడ - 533 004. |
| ప్రసంగీకులు | : | క్రీస్తు సంఘములలో పేరు గాంచిన ప్రఖ్యాత అంతర్జాతీయ సువార్తికులు మరియు స్వదేశ సువార్తికులు. |

వసతి, భోజనం : ఉచితం ; మొదట్లో 20/-రూ॥లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించ వలెను.

మీరు కుటుంబ సమేతముగా రావచ్చును.దారిఖర్చులుఎవరికి వారే భరించవలెను. మీరువచ్చి ఆత్మీయముగా మేలు పొందండి.అందరికీ ఆహ్వానము! అందరికిస్వాగతం!!

☎ :0884-2363722

2363697

రిక్కీ గూటం &

జాషువా గూటం

డైరక్టర్

# సత్యవాక్యం
# THE WORD OF TRUTH
P.o. Box -80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి ౩౦ | అక్టోబరు ౨౦౦౯ | సంచిక -౩


## దేవునికి లోబడుట

(Submitting to God)

యేసుక్రీస్తులో యున్న రక్షణను పొందుట యెట్లు? క్రీస్తులో యున్న ఆత్మీయాశీర్వాదములను నేనెట్లు పొందగలను? యేసుతో నేను సమాధానము కలిగి యెట్లుండగలను? అని నిన్ను గూర్చి నీవు ఎప్పుడైనా ఆలోచించావా?

నీ జీవితంలో ఏదో ఒక సమయంలో ఈ ప్రశ్నలనడగి యుంటావనే నాయభిప్రాయం. లేదా ఇప్పుడు అడుగుచు యుండవచ్చును. సంతోషించి అనందించుము, బైబిలు ఈ ప్రశ్నలకు జవాబిచ్చుచున్నది. "మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణ పొందుడి" యని బైబిలు చెప్పుచున్నది. అయితే మనము రక్షణ పొందుట ఎట్లో బైబిలు సూచించు విధాన్నాన్ని క్రమముగా తెలిసికొందము.

మొదటిగా మనలను పాపము నుండి రక్షించే యేసుక్రీస్తు సువార్తను వినవలెను. మరీముఖ్యముగా నీ జీవితకాలమంతయు దేవుని మాటలను వినడానికి నీ మనస్సును స్థిరపరచుకోవాలి. సత్యవాక్యమును వినుటకు కొందరు నిరాకరిస్తారు. వారు ఏర్పరచుకొన్నయభిప్రాయములకు

భిన్నముగా యున్న వాస్తవములను దురభిమానద్వేషమువలన వినుటకు నిరాకరిస్తారు. గనుక ఏమైననను సరే సత్యమును తెలిసికొనే వరకు దేవుని వాక్యాన్ని వినుటకు నిరాకరించకుండా నిష్కపటమైన హృదయాన్ని నీవు కలిగి యుండాలి. నీవింత వరకు ఊహించిన దానికీ , లేక నమ్మినదానికి భిన్నముగా, బైబిలు సత్యమును కనుగొంటే దానిని అంగీకరించగలవా? యిదివరకు మనుష్యులు నీకేమి బోధించినను, బైబిలు చెప్పుదానిని విని విశ్వసించి దానికి లోబడగలవా?

"వారందరును దేవుని చేత బోధింపబడుదురు అని ప్రవక్తల లేఖనములలో వ్రాయబడి యున్నది గనుక తండ్రి వలన విని నేర్చుకొనిన ప్రతివాడును నాయొద్దకు వచ్చును" అని యేసుప్రభువు చెప్పారు (యోహాను 6:45) "మరియు నామాట విని నన్ను పంపినవాని యందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములోనుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మృతులు దేవుని శబ్దమును వినుగడియ వచ్చియున్నది. అది ఇప్పుడే వచ్చియున్నది; దానిని వినువారు జీవింతురని నిశ్చయముగా చెప్పుచున్నానని" యేసు అనెను (యోహాను 5:24-25). అందుకే "చెవులు గలవాడు వినును గాక" యని ఆయన తరుచు పలుకుచుండేవారు (మార్కు 13:9).

మనము వినిన శుభవార్తను విశ్వసంచాలి. ఏలయనగా విశ్వాసము లేకుండ ఎవడును దేవుని కిష్టుడైయుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యందును, ఆయన కుమారుడైన క్రీస్తు నందును విశ్వాసము కలిగియుండాలి. (హెబ్రీ 11:6). నిజానికి యేసుప్రభువు దేవుని కుమారుడని మనము విశ్వసించిక పోతే నశించిపోతామని ఆయనే చెప్పియున్నాడు (యోహాను 8:24).

అందువలన మానవులందరు యేసుప్రభువునందు విశ్వాసముంచవలసిన ప్రాముఖ్యత యున్నదని దేవుడు సంకల్పించాడు. యేసుప్రభువు దేవుని కుమారుడైన క్రీస్తు అని మనము నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు నిత్యజీవము పొందునట్లును క్రొత్తనిబంధన గ్రంథము వ్రాయబడియున్నది (యోహాను 20:30,31). "కాబట్టి సహోదరులారా, మీకు ఈయన ద్వారానే పాపక్షమాపణ ప్రచురమగుచున్నదనియు, మీరు మోషే ధర్మ శాస్త్రము వలన ఏయంశములలో నీతిమంతులుగా తీర్చబడలేక పోతిరో ఆ విషయములన్నిటిలో విశ్వసించు ప్రతివాడును ఈయన వలననే యని

అపొ.పౌలు చెప్పాడు (అపొ.కా. 13:38,39).

అయితే ఈ విశ్వాసము మనకు ఎట్లు కలుగును ? అది దేవుని వాక్యము వినుటవలన, చదువుటవలన కలుగును. గనుక విశ్వసించుటకు, విశ్వాసములో ఎదుగుటకు మనము దినదినము బైబిలును చదవాలి. "కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును" అని క్రొత్తనిబంధన చెప్పుచున్నది (రోమా 10:17). మనము క్రీస్తు కృపయందును, జ్ఞానమందును అభివృద్ధిని పొందుటకు మనము దేవుని వాక్యాన్ని చదువాలి, వినాలి.

"మనము విశ్వాసము కలిగియుంటే, ఆ విశ్వాసానికి విధేయుమవ్వాలి. దేవునికి ఇష్టుడవైయుండాలంటే, నేనెట్టి విధమైన విశ్వాసముకలిగియుండాలి? " అని ప్రశ్నించుకో. యోహాను 12:42,43లో కొందరు యూదుల అధికారులను గూర్చి వ్రాయబడి యున్నది. వారిలో అనేకులు యేసుప్రభువునందు విశ్వాసముంచిరి గాని, సమాజములో నుండి వెలివేయబడుదుమేమో యని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటె మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి. అందువలన "మనుష్యుల ఎదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నాతండ్రి యెదుట నేనును ఎరుగనందును" అని యేసుప్రభువు చెప్పారు (మత్తయి 10:33).

మన విశ్వాసము క్రియజనాత్మకం కాకపోతే, అట్టిది దేవుని కిష్టమైనదికాదు. మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు అని ఆయన చెప్పెను (యోహాను 14:15). గనుక మన విశ్వాసప్రేమలు దేవుని ఆజ్ఞలకు విధేయత చూపుటకు దోహదవడాలి. ఏలయనగా క్రియాజనాత్మకం కాని విశ్వాసము మృతం.

యేసును గూర్చి విని, విశ్వాసించి, నీ పాపముల విషయమైమారుమనస్సు పొంది బాప్తిస్మము పొందుము. రక్షింపబడుము!!

# ఇచ్చుట, పుచ్చుకొనుట

## (Giving Vs Getting)

"రోగులను స్వస్థపరచుడి, చని పోయినవారిని లేపుడి కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి, ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి" యని యేసు బోధించారు (మత్తయి 10 : 8). నీవు బ్రతికియుండగానే యిమ్ము, అది ఎక్కడికి వెళ్లుచున్నదో తరువాత గ్రహిస్తావు.

మందమరుపుగలవాడు, తన విధులను గూర్చి తరుచు ఎవరో ఒకరు గుర్తు చేస్తుయుండాలి. "కాబట్టి మీరు ఈ సంగతులను తెలిసికొని మీరంగీకరించిన సత్యమందు స్థిరపడియున్నను వీటిని గూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నాను" అని పేతురు వ్రాసాడు (2 పేతురు 1:12). "పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము అని ప్రభువైన యేసు చెప్పిన మాటలు జ్ఞాపకము చేసుకొనవలెనని అన్ని విషయములలో మీకు మాదిరి చూపితినని'' పౌలు వ్రాసాడు (అపొ.కా. 22:35). మన ప్రభువు ఈలాగు చెప్పారని నేనెరుగుదును గాని పుచ్చుకొనుటే మంచిదని సంఘములో కొందరు సాకులు చెబుతారు. యేసు సత్యము చెప్పారని నీవు నమ్ముచున్నావా? దానిని ఆచరించునంతగా నమ్ముచున్నావా? లేక యేసు అబద్ధము చెప్పారా? అది అసత్యమైతే క్రొత్త నిబంధనలో వ్రాయబడిన మాత్రమున అది సత్యము కాజాలదు. అనేకులు యేసు చెప్పిన సత్యాన్ని పాటించక పోయినందున అది అసత్యం కాజాలదు.

### పుచ్చుకొనే ధన్యత

పుచ్చుకొనుటకంటే ఇచ్చుట ధన్యకరమని యేసు చెప్పినప్పుడు పుచ్చుకొనుటలో ఆనందము లేదని ఆయన ఉద్దేశ్యము కాదు . పుచ్చుకొనుటలో మనందరం మహాదానందము నొందెదమని ఎరుగుదుము. మనకు వివిధ సందర్భాల్లో అనేకులు యిచ్చిన సందర్భాలున్నాయి. అయితే పుచ్చుకొనుచు ఆహ్లాదములో యుండి యిచ్చుటలో యున్న సంతోషాన్ని మరచిపోయావు. చిన్నతనంలో తల్లిదండ్రులు మనకిచ్చిన బహుమానములు జ్ఞాపకముంటాయి. క్రొత్త సంవత్సరం రాగానే క్రొత్త బట్టలు, పుస్తకాలు వగయిరా మనకు వారిచ్చేవారు. అది యిచ్చే సమయం. పుచ్చుకొనే సమయం కూడా. జేబు దొంగలు పుచ్చుకొంటారే కాని ఇయ్యరు. జూదమాడేవారు కూడా. అంతే. యేమీ ఇయ్యకుండా అంతా పొందుదామని

చూస్తారు. పుచ్చుకొనుట కంటే ఇచ్చుటలో గొప్ప ఆనందమున్నదని తెలిసికొంటాము. మనకియ్యబడదిన సంగతులన్ని మన నుండి తీసివేస్తే, మనం జీవించలేము. యెహోవా దేవుని నుండి మనం పొందు ఆశీర్వాదములన్నీ ఆలోచించు. పాతనిబంధనలో దేవుడు తన ప్రజల నాశీర్వదించెదను" అని తరచు దేవుడు చెప్పారు. మనందరం దీవించబడ్డాము. గాని మనం ప్రార్థించేటప్పుడు ఎప్పుడు అడుగుచునే యుంటాము. కృతజ్ఞత చెల్లించము. మన కృతజ్ఞతాభివందనము కంటే విజ్ఞాపనలే ఎక్కువ .అంటే పుచ్చుకొనుటకే మనందరం మొగ్గుచూపుతున్నాము. గాని "పుచ్చుకొనుట కంటే ఇచ్చుట మేలని " మన ప్రభువు చెప్పారు.

ఇచ్చుటలో ఆనందము

యిష్టపూర్వకంగా సంతోషముతో యిచ్చే హృదయాన్ని బట్టి ప్రభువు ఆనందిస్తారు. "సణుగుకొనకయు, బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను. దేవుడు ఉత్సాహాముగా ఇచ్చు వానిని ప్రేమించును'' (2 కొరింథీ 9:7). దీనిలో ఆశ్చర్యపడవలసిన పనియేదీలేదు. ఇట్టి దానినే మనం ప్రేమిస్తాము. సణుగుకొంటూ ఎవరైనా మనకేది యిచ్చినా దానిని కావాలనివెవరనుకొంటారు?

భర్త దూరప్రాంతములకు వెళ్లి తిరిగి వస్తూ తన భార్యకు ఏదైనా బహుమతి తెచ్చి, యిదిగో దీనిని తేలేకపోతే సణుగుకొంటావని దీనిని తెచ్చానని చెబితే ఎట్లుంటాది? అది భార్యకు యిష్టం వుండదు. దానిలో ప్రేమ లేదు. సంఘసభ్యులు కొందరు అట్టివారే. వాళ్ల ప్రతి ఆదివారం సణుగుతు, బలవంతముగా కానుక యిస్తారు. అట్టివారు నిజానికి దేవుని సిగ్గుపరచుచున్నారు.

2 కొరింథీ 8వ అధ్యాయములో మనం యిచ్చుటకు అమితాసక్తిగల వారిని గూర్చి చదువుదుము. వాళ్లు మనః పూర్వకముగా పౌలును వేడుకొన్నారు. అతడిట్లు వ్రాసాడు : సహోదరులారా, మాసిదోనియ సంఘములకు అనుగ్రహింపబడియున్న దేవుని కృపను గూర్చి మీకు తెలియ చేయుచున్నాము. ఏలాననగా వారు బహుశ్రమ వలన పరీక్షింపబడినా, అత్యధికముగా సంతోషించిరి. మరియు వారు నిరుపేదలైనను వారి దాతృత్వము బహుగా విస్తరించెను. ఈ కృప విషయములోను పరిశుద్ధుల కొరకైన పరిచర్యలో పాలుపొందు విషయములోను మనః

పూర్వకముగా మమ్మును వేడుకొనుచు, వారు తమ సామర్థ్యము కొలదియే గాక సామర్థ్యము కంటె ఎక్కువగాను తామంతట తామే యిచ్చిరని సాక్ష్యమిచ్చుచున్నాను. ఇదియుగాక మొదట ప్రభువునకును, దేవుని చిత్తము వలన మాకును, తమ్మునుతామే అప్పగించుకొనిరి." (2 కొరింథీ 8: 1-5).

మాసిదోనియలో యున్న క్రైస్తవులను గూర్చి పౌలు అమితముగా సంతోషించెను. వారికున్న దానిని గూర్చి వారి స్వభావము చాలమంచిది. పరిశుద్ధుల కొరకైన పరిచర్యలో పాలుపొందు విషయము వారు తమ సామర్థ్యమునకు మించి యిచ్చి సంతోషించిరి. యిచ్చుటకు వారు పౌలును బ్రతిమలాడిరి. ఎంత ధన్యత !

యిచ్చుట దైవ లక్షణము:

దేవుడు బహుగా యిచ్చువాడు. ఆయన అనేక సంగతులను మనకిచ్చు చున్నారు గాని మనం వాటిని లక్ష్యపెట్టుటలేదు. సూర్యుడు, చంద్రుడు,నక్షత్రములు, నీరు గాలి, రుతువులు మొదలగునవన్నీ మనం మామూలే అనుకొంటాము. ప్రత్యేకంగా లక్ష్యపెట్టము. దేవుడు మనకు బైబిలును, క్రీస్తు సంఘాన్ని, పరలోక నిరీక్షణను ఇచ్చారు. ఆయన వీటన్నిటిని యిచ్చుచున్న దేవుడై యున్నాడు. ఆయన బహుగా ఇచ్చుదేవుడు.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయననుగ్రహించెను"(యోహాను యొక్క ముఖ్యాంశము. సువార్త యొక్క కేంద్రము. దేవుడు ఇచ్చుటయే గాక త్యాగ పూరితముగా ఇచ్చారు. ఆయన తన అద్వితీయ కుమారుని ఇచ్చారు. ఆయన ఉచితముగానే యిస్తారు. "తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుక తీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?" (రోమా 8:32).

దేవుడు ధారాలముగా ఇస్తారు. "మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను. అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవరిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు" (యాకోబు 1:5). దైవలక్షణం కలిగి యుండాలంటే మనము ఇయ్యాలి. ఇచ్చుటలో దైవలక్షణం కలిగి యుండాలంటే త్యాగ పూరితంగా, ధారాళంగా ఇస్తాము. రోమా 12:1లో పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును

బట్టి మిమ్మును బలివూలు కొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" (రోమా 12:1).

కొందరు ఇచ్చుట నేర్చుకోలేదు గనుక వారికి సమృద్ధియుండదు. ఇచ్చుటకు విప్పిన గుప్పిళ్ళు పుచ్చుకొనుటకు విప్పబడును. ధారాళముగా ఇచ్చుచున్న వ్యక్తిని అతని దాతృత్వమును గూర్చి ప్రశ్నించగా అతడిట్లు చెప్పాడు : "నేను బీదవానిగా యున్నప్పుడు ఇచ్చుటకు నా వద్ద యేమీలేదు. గాని నేను ఇచ్చుట నేర్చుకొన్నాను. ఇచ్చే నా చేతులకంటే ధారాళముగా ఇచ్చే దేవుని చేతులు గొప్పవి". దేవుని ప్రజలకు ఇది ఎల్లప్పుడు అయన వాగ్దానమే. దేవుని కేంటె ఎక్కువ ఎవరు ఇయ్యలేరు. "నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి. దీని చేసి మీరు నన్ను శోధించిన యెడల నేను అకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:10). క్రొత్త నిబంధనలో యిదే సత్యాన్ని పౌలు చెప్పాడు: "కొంచెముగా విత్తువాడు కొంచెముగా వంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును అని యీ విషయమై చెప్పవచ్చును" (2 కొరిథీ 9 :6). ఇచ్చుటకు నిరాకరిస్తే జీవించుటకు నిరాకరించుటయే

"సైన్యములకు అధిపతి యగు యెహోవా సెలవిచ్చునదేమనగా మీరు ఆయాజ్ఞను అలకింపకయు, నా నామమును ఘనపరచునట్లు మనఃపూర్వకంగా దానిని ఆలోచింపకయు ఉండినయెడల నేను మీ మీదికి శాపము తెప్పించి మీకు కలిగిన అశార్వాద ఫలమును శపింతును " (మలాకీ 2:2). దేవుడిచ్చు ప్రతి ఆశీర్వాదము శాపముగా కూడ తయారు కాగలదు. మనం అనుభవించుటకు దేవుడు దీవెనలనిచ్చును, మనం వాటిని సద్వినియోగము చేయాలి. ధనం గొప్ప అశార్వాదమే, గాని అది శాపము కూడ కాగలదు. "ఇహమందు ధనవంతులైన వారు గర్విష్ఠులు కాక అస్థిరమైన ధనము నందు నమ్మికయుంచక సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధాకాళముగా దయచేయు దేవునియందే నమ్మిక యుంచవలెను" (1తిమో 6:17). దేవుని దీవెనలను పూర్వీకులు సరిగా అంగీకరించలేరందున దేవుడు వారిని శపించారు. వారు ఇచ్చుటకు నిరాకరించారు గనుక దేవుని యీవులను సరిగ అంగీకరించలేకపోయారు. పుచ్చుకొనుట కంటె ఇచ్చుట మేలని అనుభవపూర్వకముగా గ్రహించిన వాడే సరిగ ఇయ్యగలడు. సమస్త జ్ఞానమునకు మించిన సంతోషముఇచ్చుటలో యున్నది.

# భౌతిక రసాయనిక శాస్త్రములలోదేవుని రుజువు

(Evidence of God in Physics & Chemistry)

భౌతిక శాస్త్రాన్ని, రసాయనిక శాస్త్రాన్ని చదివినవారు ఈ విశ్వం అంతా భౌతిక సూత్రములతో చలింపచేయబడు చున్నదని ఎవుగుదురు. ఆసూత్రములన్నియు గణిత తత్వము కలిగియుండుట వలన వాటిని గణితమ సూత్రములలో చెప్పుకొనవచ్చును. అవి ఎంత ఖచ్చితమైనవి మార్పు లేనివంటే, శాస్త్రజ్ఞులు వాటిసహాయము వలన నే మానవులను చంద్రునిపైకి పంపి మరల భూమికి తీసికొని రా గల్గుచున్నారు.

భౌతిక రసాయనిక సూత్రములను మానవులు తయారు చేయలేదు. మానవులు వాటిని కనుగొనకముందు నుండే అనాది కాలమునుండే యున్నాయి, యివి ఎంత నమ్మదగినవి, ఖచ్చితమైన వంటే అవి 'భౌతిక శాస్త్ర నిశ్చయాలు' (The Constants of Physics) అని పిలువబడ్డాయి.

'భౌతికశాస్త్ర నిశ్చయాలను' గూర్చి శాస్త్రజ్ఞులు ఎక్కువ తెలిసికొనే కొలదీ, ఈ విశ్వమంతయు ఎంత సున్నితంగా ఖచ్చితంగా ఏర్పాటు చేయబడిందో తెలిసికొని ఆశ్చర్యచకితులగు చున్నారు. జీవముకు కావలసిన సరియైన పరిస్థితులను కల్పించుటకు భౌతిక శక్తులన్నియు సమిష్టిగా కృషిచేయుచున్నవి. ఈ విశ్వమంతయు ఎంత సున్నతముగా మీటించబడిందో శాస్త్రజ్ఞులు తెలిసికొని దానిని గూర్చి చర్చించుచుయుంటారు. జీవము కత్తిపదును మీద వ్రేలాడ జేయబడిందని వారంటారు. అంటే భౌతిక సూత్రాలలో ఏదైనా స్వల్పముగా సడలించబడతే, భూమిపై జీవముండుట అసాధ్యమగును.

గత 30 సంవత్సరములలోను తనేక మంది భౌతిక శాస్త్రవేత్తలు పరిణామ సిద్ధాంతమును గూర్చి తమ యభిప్రాయములను మార్చుకొనుటలో ఆశ్చర్యములేదు. ఈ విశ్వమంతయు మన క్షేమము కొరకు తదుజాగరూకతతో మల్చబడెననే రుజువులను వారు చూడ గల్గుచున్నారు. ఒక అమితజ్ఞుని వలన అది రూపుదిద్దబడిన మూలాంకములను చూడగల్గుచున్నారు. ఈ పాఠంలో ఆ రుజువులలో కొన్నింటిని కనుగొందాము.

అణువులు (Atoms)

భౌతిక ప్రపంచమంతా అణువులతో తయారు చేయబడినది. ఒక అణువు న్యూట్రాన్, ప్రోటాన్, ఎలక్ట్రాన్ అనుమూడు సూక్ష్మ భాగాలతో సమకూడినది. ఆ మూడింటిలోను న్యూట్రాన్ ఎలక్ట్రక్ ఛార్జియేమీ వుండదు. అది తటస్థం.

ప్రోటాన్ న్యూట్రాన్ కంటె కొంచెము చిన్నది. దానిలో పోజటివ్ ఛార్జియున్నది. న్యూట్రాన్లు, ప్రోటాన్లు కలిసి బంధింపబడి అణువు యొక్క కేంద్రమగు న్యూక్లియస్ అగును.

ఉన్నా మూడింటిలోను ఎలక్ట్రాన్ అతి స్వల్పమైనది గాని అదినెగటివ్ ఛార్జిగలది. సూర్యుని చుట్టు గ్రహాలు ఎట్లు పరిభ్రమిస్తు యుంటాయో అట్లే ఎలక్ట్రాన్లు అణువు యొక్క న్యూట్రాన్ల చుట్టు తిరుగుచు యుండును. అణువులు వివిధములుగా ఏర్పడిన దానినిబట్టియు అవి ఒకదానితో నొకటి పరస్పరముగా పనిచేయుటను బట్టియు ఈ విశ్వంలో సమస్తమును సంభవించును.

ఈ విశ్వములో మనకు తెలిసినంత మట్టుకు 114 మూల పదార్థములున్నవి (elements) అవి క్లోరైడ్, హీలియం, హైడ్రొజన్, ఇనుము, సీసము, అక్సిజన్, సోడియం మొదలగునవి. ప్రతి మూల పదార్థముదాని లక్షణములను కలిగియున్నది. ఈ లక్షణాలు ఎల్లప్పుడు ఒకేలాగుండును. వాటి నమూనాను Periodic Law అని పిలుచుదురు. అంటే ఎక్కడైతేచట్టమున్నదో, అక్కడ శాసనకర్త యుంటాడు.

వివిధములైన అణువులు కలిసి ఏకమైనప్పుడవి వేరొక రసాయనిక మిశ్రమగును. ఉదాహరణకు, నీరు ఉప్పు, రెండు హైడ్రొజన్ అణువులు ఒక్క అక్సిజన్ అణువు కలిస్తే నీరు ఏర్పడును. అట్లే సోడియం అణువు ఒక దానితో క్లోరైడ్ అణువు ఒకటి కలిస్తే ఉప్పుఏర్పడును.

భౌతిక రసాయనిక శాస్త్ర చట్టములు భూమిపై జీవముండుట కు అత్యవసరము.

నాలుగు ప్రాధమిక శక్తులు (Four Fundamental Forces)

ఈ లోకంలో నాలుగుద ప్రాధమిక శక్తులున్నాయి. అవి 1) బలమైనశక్తి 2) బలహీనశక్తి 3) ఎలక్ట్రోమేగ్నెటిక్ శక్తి 4) అకర్షణ శక్తి అనునవి. వీటిని భౌతిక శాస్త్రము యొక్క నాలుగు శక్తులు అని పిలుస్తారు ఈ నాలుగు శక్తులు సమైక్యత కలిగి పనిచేయాలి. లేకపోతే అణువుల పద్ధతి అంతయు కూలబడును ఇప్పుడు అనాలుగు శక్తులను గమనించునాము.

అకర్షణ శక (The Force of Gravity):

పరిమాణమును బట్టియున్న ఆకర్షణన Gravityఅందురు (Gravity is attreaction due to mass). బలము పరిమాణములో యున్న న్యూట్రాన్లు, ప్రోటాన్లను బట్టియు, దూరమును బట్టియు నిర్ణయించబడును పరిమాణవకెక్కువైతే, ఆకర్షణ శక్తి కూడ ఎక్కువే యుండును. పరిమాణవము (mass)నుండి దూరం ఎక్కువ య్యేకొలదీ ఆకర్షణ శక్తి మరింత బలహీనమగును.

సూర్యుని విస్తీర్ణము చాలగొప్పది, భూమి యొక్కపరిమాణము కంటేదాని పరమాణము మూడు లక్షల రెటుకెక్కువ. అందు వలననే భూమియు మిగతా గ్రహములును ఒక దానినొకటి తమ భ్రమణములో బంధింపబడియున్నవి.

నాలుగు ప్రాధమిక శక్తులలోను ఆకర్షణ శక్తి బలహీనమైనదిగాని విశ్వంలో ఎక్కువ ప్రభావము గల శక్తి అది. విశ్వంలో యున్న పదార్థమంతయు, శక్తి అంతయు పదార్థము శక్తి ఎక్కువ యున్నా అక్కడికి ఆకర్షింపబడును. ఆకర్షణ శక్తి వలననే విశ్వమంతయు కలిసి బంధింపబడియున్నది.ఆకర్షణశక్తి బలహీనముగా యుంటే విశ్వం ముక్కలై ఎగిరి పోవును. అది బలంగా యుంటే జంతువులు మానవులు చిత్తు చేయుబడును. విశ్వం కూలిపోవును.

ఎలాక్ట్రో మేగ్నెటిక్ శక (Electrko Magnetic Force):

అయస్కాంతములతోను విద్యుత్ శక్తితోను పనిచేయువారుభిన్నమైన విద్యుత్ప్రేరణలు (Opposite Changes)ఆకర్షించునని, ఏకరకమై విద్యుత్ ప్రేరణలు మళ్లగొట్టబడునని ఎరుగుదురు. ప్రోటాన్‌లో యున్న పోజాటివ్ ఛార్జి ఎలక్ట్రాన్‌లో యున్న నెగటివ్ ఛార్జ్‌ని ఆకర్షించును, ప్రతి అణువులోను ఒక ఎలక్ట్రాన్ యున్నది. ఒక హైడ్రొజన్ అణువు ఒక ప్రోటాన్‌ను ఒక ఎలక్ట్రాన్‌ను కలిగియున్నది. అది విశ్వంలో యున్న అత్యున్నత మూలపదార్థము అది అది తేలికయైనది. సీసములో యున్న అణువు ప్రపంచమంతటిలోను అతిబరువైనది. దానిలో 82 ప్రోటాన్లు, 82 న్యూట్రాన్లు ఉంటాయి.

ఎలక్ట్రో మేగ్నటిక్ శక్తి గనుక కొద్దిగా బలహీనముగా యుంటే, ఎలక్ట్రాన్లన్నియు రోదసీలోకి ఎగిరి పోవును. భూమి మీద జీవము లేకుండా పోవును. ఎలక్ట్రోమేగ్నటిక్ శక్తి గనుకబలముగా యుంటే, ఎలక్ట్రాన్లన్నియు న్యూక్లియస్‌కు అతుక్కొనియుండును. అవి మిగతా అణువులతో చేర్చబడుటకు వీలు లేకుండును. అట్లయినప్పుడు నీరు, ఉప్పు మొదలగునవి వాటి మిశ్రమము వలన లభ్యము కాక

పోవును .

బలహీనశక్తి (The Strons Force):
బలమైన శక్తి అనునది నాలుగింటిలోను అతి బలమైనది. అది అకర్షణ శక్తి కంటే వేలకు వేలకోట్లు మట్టుకు శక్తి వంతమైనది. అణువు యొక్క న్యూక్లియస్‌లో యున్న ప్రోటాన్లను, న్యూట్రాన్లను కలిపి యుంచే శక్తి అది.

పోజిటివ్ విద్యుత్ ప్రేరక శక్తిగల రెండు మూడు ప్రోటాన్లు న్యూక్లియస్‌లో కలిసినప్పుడు అవి ఒక దాని నొకటి వెళ్ళగొట్టునని మానం భావిస్తాము, బలమైన శక్తిలేకపోతే జరిగేది అదే, ఈ శక్తి ప్రోటాన్ల గుంపును, న్యూట్రాన్ల గుంపునుకలిపియు స్థిరముగా ఉంచును. ఈశక్తి యొక్క బలము ఖచ్చితంగా యుంటేనే జీవం ఉండును. అది గనుక ఎక్కువ శక్తివంతమైతే జీవముంతయు ముద్దగా చేయబడును. అది బలహీనంగా యుంటే, అణువులు తయారుకావు; సూర్యుడు ప్రకాశింపదు, భూమిపై జీవముండదు.

బలహీన శక (The weak Force) :
బలహీనశక్తి బలమైన శక్తి కంటే లక్షరెట్లు తక్కువైనది, అణువులో యున్న వ్యక్తిగత రేణువులకే దాని శక్తి ప్రభావితం, గాని జీవము కొనసాగింపబడుటకు బలహీన శక్తి ప్రాముఖ్యమైనది. అది లేక పోతే సూర్యుడు మండదు, సూర్యుడు లేక పోతే భూమిపై జీవముండదు.

హైడ్రోజన్ హీలియంగా మార్చబడును హైడ్రొజన్ ఇంధనము, హీలియం కాలిపోయిన బూడిద. ఈ మార్పు జెందే విధానములో ఇంచుమించు 0.7% హైడ్రొజన్ పరిమాణము శక్తిగా మార్చబడి భూమివెలుగు,వేడి సరఫరా చేయబడుచున్నది. ప్రతి సెకనుకు సూర్యుడు భూమిమీద యున్న శక్తి ఉత్తేజక కేంద్రములన్నిటి కంటే (Power Plants)కోట్లకోట్ల రెట్లు శక్తిని ఉదయింపజేయుచున్నాడు.

ఇంత జటిలమైన సంగతి హేతువులేకుండా జరిగియుండదు. అదంతయు ఒక మహాజ్ఞానిచే డిజైన్ చేయబడెను. ఆయనే భౌతిక శాస్త్ర సూత్రముల నేర్పరచిన వాడు. ఆయనను దేవుడు అని బైబిలు పిలుచుచున్నది.

నీరు (Water):
ఇప్పుడు నీటి యొక్క లక్షణాలను గమనించుదాము. నీటి యొక్క మూలకణము రెండ్రు హైడ్రొజన్ అణువులు. ఒక్క ఆక్సిజన్ అణువుతో తయారైనది, నీటి లోయున్న ఈ అణువులు నిర్మాణ పద్ధతినిబట్టి మిగతా మిశ్రమములో నీటిలో కలిసిపోయే రీతిగ నిర్మించబడినది. ఉదాహరణకు ఉప్పులో సోడియం అణువు

ఒకటి, క్లోరైడ్ అణువు ఒకటి కలిసి యున్నాయి (Na Ci). ఉప్పునీటిలో వేయబడినప్పుడు సోడియం అణువు ఆక్సిజన్‌తోను. క్లోరైడ్ అణువు నైట్రోజన్ తోను అంటుకొని పోవును. ఈ రీతిక ఉప్పు యొక్క మూలకణము విభజింపబడును. దానిలోని మూలకణముల బంధములు త్రెంపబడును. అది నీటిలో కలిసిపోవును

నీరు తనలో ఇంకింపజేసుకొనే శక్తి కలిగియుండుట వలన భూమిపై జీవముండుటకు బహుప్రాధాన్యమైనది,

మన శరీరములో ప్రసరించు రక్తము 83% నీరే, జీర్ణాశయములో నుండి పోషకాలను తనలో ఇనుమడింప జేసుకొని శరీరములో యున్న ప్రతికణమునకు వాటిని అది కొనిపోవును. నీరు భూఇలో నున్న పోషకాలను కూడ ఇనుమడింప జేసుకొని

వృక్షాదులకు కొనిపోవును. భూమి మిద నున్న జీవరాశులన్నియు తనలో ఇనుమడింప జేసుకొనే శక్తిగల నీటిపై ఆధార పడియున్నవి.

నీటిమూలకణములో యున్న అణునిర్మాణ పద్ధతి అసాధారణమైనది. బహుశీతల వాతావరణములో నీరు ఘనీభవించును. ద్రావకములన్నియు ఘనీభవించగానే బరువు ఎక్కువై మునిగిపోవును, గాని నీరు దానికి భిన్నముగా యమున్నది, 40 డిగ్రీల సెల్సియస్ లో నీరు ఘనీభవించి ఐస్ ముక్కలుగా తయారగును. అవి నీటి కంటే తేలిక. అందు వలననే ఐస్ తేలును.

నీటిలో ఐస్ తేలడం కంటే మునిగి పోతే ఏమవునోలాలోచించు. శీతాకాలములో భూమి యొక్క శీతల ప్రదేశములలోమునకన నీరంతయు నదులలోను, సముద్రములలోను. చెరువులలోను, కాలువలలోను యున్ననీరంతయు అట్టడుగునుండి పైకి అంతయు గట్టి ఐస్ ముక్కలాగయిపోతే, నీటిలోయున్న జలచరములన్నియు మృతి జెందును. చేపలన్నియు నాశనమగును ఆహారములేక జంతువులన్నియు నశించును. మరియు జలతరంగములు. ప్రవాహము లేనందున అంతయు స్థంభించిపోవును. భూమి మీద జీవమున కాధారముగా నీరు సృజింప బడెననుట విదితమే.

ఆశ్చర్యంగా సున్నితముగా శృతిచేయబడుట (Amazing fire Trenity)

జీవరాసులు సుఖముగా యుండుటకు భౌతిక శాస్త్ర ప్రాధమ్మి సూత్రములు సున్నితంగా శృతి చేయబడినవి. మన నివాస గృహము

ఆశ్చర్యంగా సృష్టించిన విశ్వమును గూర్చి మనం తెలుసుకొనేకొలది, ఒక అమితజ్ఞానినముూనకు మనం చూడగల్గు చున్నాము. ఈ విశ్వమంతయు,భౌతిక శాస్త్రనూత్రములన్నియు మనం గ్రహించుకోగలరు. ఇంత ఆశ్చర్యంగా శృతిచేయబడిన విశ్వమే దేవుని ఉనికికి గొప్ప నిదర్శనము.

ముగింపు :

నీరు యొక్క అసాధారణ గుణములన్నెట్లు వివరించగలము? భౌతిక రసాయనిక సూత్రములు జీవనాధారముగా యుండుటకు మనం ఎట్లు వివరించగలము ?

బైబిలు ఇట్లు చెప్పుచున్నది " అయినకు దేవుడు ఆకాశము నుండి మీకు వర్షమును ఫలవంతములైన రుతువులను దయచేయును ఆహారమునను గ్రహించుచు ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు, మేలు చేయుటచత తన్ను గూర్చి సాక్ష్యము లేకుండా చేయలేదు'' (అహో.కా.14.17)

ఆకాశములకు సృష్టికర్తయైన యెహోవా దేవుడు అయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగానుండట్లు అయన దాన్ని సృజింపలేదు. నివాసస్థలమునగునట్లుగా దాని సృజించెను (యెషయా 45:18)

నీవు దేవుని యందు నమ్ముచున్నావా ? అయన నీయందు నమ్మిక యుంచి యున్నాడు.

## మన దేవుడు దహించు అగ్ని
(Our Lord is a Consuming Fire)

అగ్ని మంచి పరిచారకుడుగాని మంచి నాయకుడు కాదు అని వ్రాయబడి యుండుటను మనము గమనిస్తూ యుంటాము. ఈ భూమిపై గాలి, నీరు, అగ్ని అనునవి మిక్కిలి అవసరమైన విషయములు. కాని ఈ అగ్ని అస్తులను, ప్రాణములను సహా నాశనము చేయును. ఈ అగ్ని లేక నిప్పు మనకు వెలుతురును, వేడిమిని యిచ్చును. మన ప్రాచీన మానవుడు రెండు రాళ్లను ఒకదానితో మరి యొకటి రాపిడిచే యుట ద్వారా నిప్పును తయారు చేసెడివాడు. కాని దేవుడు సమస్తమునకు సృష్టికర్త యై యున్నాడు.

సూర్యుడు పెద్ద అగ్నిగోళమని మనకు తెలియును. వివిధ రకములైన వాయువులు నిర్విరామముగ అచ్చట మండుటచే దాని నుండి వెలుతురు, వేడిమి వచ్చుచున్నవి. భూమిపై అగ్ని యెప్పుడు, మండు చున్నట్లుండును అచ్చట మండుటచే దాని నుండి వెలుతురు, వేడిమి వచ్చుచున్నవి. అగ్ని పర్వతములు బ్రద్దలైనప్పుడు అగ్ని

వెదజల్ల బడును. అట్లు జరిగిన యెడల దాని ఫలితములు ఎట్లుండునో మనకు తెలియును, భూగర్భములో పెట్రోలు, పవిధ రకములైన వాయువులు , బొగ్గు మున్నగునవెన్నియో గలవు. చంద్రమండల చోదన విమానము భూమికి తిరిగి వచ్చు సందర్భములో కొన్ని పర్యాయములు అది కూడ కాలిపోవును. దీనిని బట్టి వాతవరణములో యెప్పుడు అగ్నికూడ యుంటాది.

దేవుడైన యెహోవా అదాము, హవ్వలను ఏదేను తోటనుండి వెడలిగొట్టి జీవవృక్షమును కాయుటకు యిటు, అటు, తిరుగుచున్న ఖడ్గజ్వాలలను నిలువ బెట్టెను(అది.కా. 3:24). హెబెలు, నోవహు, అబ్రహాము, ఇస్సాకు, యాకోబు మరియు యాజకులైనట్టివారు బలిపీఠముపై వివిధ రకములైన బలుల నర్పించుటకు వారు అగ్నిని ఉప యోగించెడి వారు.హోరేబు పర్వతముపై వివిధరకములైన బలుల నర్పించుటకు వారు అగ్నిని ఉపయెగించెడి వారు. హోరేబు పర్వతముపై ఒక మండుచున్న పొదలో దేవుడు మోషేకు ప్రత్యక్షమైనను పొద కాలిపోలేదు (నిర్గమ 3:1-4).

అరణ్యములో ఇశ్రాయేలీయులను పగలు మేఘస్తంభములో, రాత్రి అగ్ని స్తంభములోను దేవుడు వారిని కాపాడుచువచ్చెను. ఇశ్రాయేలీయులకు తన నిబంధన నిచ్చుటకుగాను దేవుడు సీనాయి పర్వతము మీదికి అగ్నిలో దిగివచ్చెను (నిర్గమ 19:18, 24:17; యెషయా 33:14-16). బలిపీఠము మీద అగ్ని నిత్యము మండుచుండ వలెను గాని ఆరిపోకుడదని దేవుడు అజ్ఞయిచ్చెను (లేవి.కా. 16:13). అగ్నిరథమును అగ్ని గుఱ్ఱములను లేవబడి ప్రవక్తయైన ఏలియాను సజీవునిగా పరమందున్న తండ్రి యొద్దకు తీసుకొనిపోయెను (2 రాజులు 2:2-11). ఎంతో భయముతో యుండిన ప్రవక్తయైన ఏలిషా కండ్లను దేవుడు తెరవగా తనచుట్టు ఆవరించియున్న అగ్నిరథములను, అగ్ని గుఱ్రములను చూచెను (11రాజులు 6:8-17). బలిపీఠము నుండి తీసిన నిప్పు యెషయా యొక్క పెదవులకు తగిలించుట ద్వారా పాపప్రాయశ్చితము జరిగెను (యెషయా 6:6). పెంతెకోస్తు దినమున అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడి వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నింపబడిరి (అది.కా. 2:1-4), హెబ్రీ గ్రంధకర్త క్రైస్తవులను ఈ విధంగా హెచ్చరించుచున్నాడు మనము నిశ్చలమైన రాజ్యమును పోంది దైవకృప కలిగి యుందము (హెబ్రీ 10:26).

ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు (హెబ్రీ 12:29).

క్రొత్త నిబంధన గ్రంథములో దేవునికి అవిధేయులైన వారిపై ఆయన కోపాగ్ని వచ్చినట్లు లేదు కాని పాత నిబంధన గ్రంథములో అట్టివి మనకు గోచరించును. సోదొమ గొమొఱ్ఱాల పాపము దేవుని దృష్టిలో ఘోరమైనపుడు యెహోవా యొద్దనుండి గంధకమును, అగ్నిని ఆకాశము నుండి కురిపించి వారిని నాశనము చేసెను (ఆది.కా. 19:24). అహరోను కుమారులైన నాదాబు, అబీహులు దేవుని సన్నిధిలో అగ్నిని అర్పించినప్పుడు ఆకాశము నుండి అగ్ని దిగి వచ్చి వారిని దహించివేసెను (లేవి.కా.10:1 -2). మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు. అరణ్యములో ఇశ్రాయేలీయులు ఆయనను గూర్చి సణుగుచుండినపుడు యెహోవా దానిని విని ఆయన కోపము రగులు కొని అపాళెములో ఒకకొనను దహించసాగెను. మోషే యెహోవాకు మొర పెట్టినప్పుడు ఆ అగ్ని అగెను (సంఖ్య.కా. 11:1). మన దేవుడు దహించు అగ్ని. కోరహు సంతతి వారైన రెండు వందలయాబది మంది మోషే అహరోనులకు విరోధముగ లేచి మేము అందరము పరిశుద్ధులము. మాపై మీరేల మిమ్మును మీరు హెచ్చించు కొనుచున్నారని మాట్లాడినపుడు మోషే ఆమాటలు విని సాగిలపడెను. మరియు యెహోవా యొద్ద నుండి అగ్నిబయలుదేరి ఆ రెండు వందల యాభైమందిని కాల్చివేసెను (సంఖ్య16:3 -18). ఆయన కట్టడలను వ్యతిరేకించు వారి విషయ ములో దేవుడు దహించు అగ్నివలె యుండును. అహాబు రాజు ఇశ్రాయేలీ యులను పరిపాలించు కాలంలో వారు బయలు దేవతను పూజించుటకు ప్రారంభించిరి. దేవుని బిడ్డయైన ఏలీయా ప్రవక్త బయలు ప్రవక్తలందరిని కర్మెలు పర్వతము దగ్గర ప్రోగుచేసి బలిపీఠము మీద వధింపబడి యున్న ఎద్దును దహింపచేయునట్లు మీ దేవతకు ప్రార్థన చేయుడని చెప్పగా వారి దేవతలు దానిని దహింపలేకపోయిరి. కాని మన దేవుడు నిజమైన దేవుడు గనుక యెహోవా అగ్నిదిగి దహనబలి పశువులను కట్టెలను, రాళ్లను అగ్నిను దహించి కందకము మందున్న నీళ్లను ఆరిపోచేసెను (1 రాజులు 18:38). మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు ఆయన ఉగ్రతను సహింపగలిగిన వాడెవడు? ఆయన కోపాగ్ని యెదుట నిలువగలిగిన వాడెవడు. ఆయన కోపము అగ్నివలెపారును. ఆయన కొండలను కొట్టగా అవి బ్రద్దలగును ( నహూము 1:6).

మన దేవుడు దహించు

అగ్నివలె యున్నాడు. నా మాట అగ్ని వంటిది కాదా? బండలను బ్రద్దలు చేయు సుత్తె వంటిది కాదా? (యిర్మియా 23:29, 5:14). మన విశ్వాసము మనము చేయు పని ఈ అగ్ని వలన పరీక్షింపబడును (1 పేతురు 1:7,1. 1కొరింథీ 3:13).

బాప్తిస్మ మిచ్చు యోహాను ఈ విధంగ చెప్పుచున్నాడు. ఆయన చేట చేతిలో యున్నది. ఆయన తన కళ్లమును బాగుగా శుభ్రముచేసి, గోదుమలను కోట్టులోపోసి పొట్టును కాల్చివేయునని చెప్పెను (మత్తయి 3:12). ఎవరి జీవితమైతే నీతి వంతమైనది కాదో వాడు మండుచున్న అగ్నిగుండములోనికి త్రోయబడుదును (మత్తయి 13:42). యోహాను 15:4; ప్రకటన 20:15).

మన ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకమునకు తిరిగి రానై యున్నారు. ఆయన పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై దేవుని ఎరుగనివారికి, సువార్తకులోబడని వారికిని ప్రతిదండన చేయును (2థెస్స 1:8). ఇప్పుడున్న ఆకాశము,భూమియు భక్తిహీనుల తీర్పునునాశనము జరుగు దినమువరకు అగ్నికొరకు నిలువచేయ బడినవై అదే వాక్యము వలన భద్రము చేయబడి యున్నవి (2 పేతురు 3:7-8). మన దేవుడు దహించే అగ్నియై యుండి ఆయన బిడ్డలను ఆ అగ్నిగుండము నుండి రక్షించగల సమర్థుడు (ప్రకట 20:15).

– కవితా గూటం

---

# పెళ్లి పల్లకి

## వరుడు కావలెను

| | | |
|---|---|---|
| వయస్సు | : | 29 సం॥లు |
| చదువు | : | MA-ECONOMICS &PGDCA |
| అకాడమిక్ | : | తెలుగు టీచర్ |
| రంగు | : | చామన ఛాయ |
| ఎత్తు | : | 4'7" |

## వధువు కావలెను

| | | |
|---|---|---|
| వయస్సు | : | 26 సం॥లు |
| చదువు | : | SSC |
| వృత్తి | : | పెయింటింగ్ కాంట్రాక్టర్ |
| రంగు | : | చామన ఛాయ |
| ఎత్తు | : | 5:3" |

క్రీస్తు సంఘస్థులయితే మంచిది. వివరములకు

Contact:9393750047, 9705684466

# మీరు బోధకులై యుండ వలసిన వారు

## (You ought to be Teachers)

యేసు గొప్పబోధకుడని వర్ణించబడెను, బోధకుల వలన నేడు సువార్త వ్యాప్తి జెందుచున్నది. సంఘములో మంచి బోధకులు అవుసరము. బోధకుల వలన మంచి నాయకులు తయారవుతారు. క్రీస్తు సంఘానికి మంచి ఉపదేశకులు అవసరము "కాలమును బట్టి చూచితే మీరు బోధకులుగా ఉండవలసిన వారై యుండగా, దేవోక్తులలో మొదటి మూల పాఠములను ఒకడు మీకు మరల బోధింపవలసి వచ్చెను. మీరు పాలు త్రాగవలసిన వారేగాని బలమైన ఆహారము తినగల వారు కాదు" (హెబ్రీ 5:12).

మొదటి శతాబ్దములో వలెనే నేడుకూడ అనేకులు బోధకులు, ఉపదేశకులుగా ఉండ వలసినవారు అట్లుకాకుండా యున్నారు. వారు ఇతరులకు బోధింప వలసిన వారై యుండగా వారికే అనుభవజ్ఞులైన వారు బోధింప వలసి వచ్చుచున్నది. మొదటి మూల పాఠములను వారికి పదే పదేబోధింప వలసి వచ్చుచున్నది. కొందరైతే అట్టి తరుణాన్ని పొందలేక తమ నిత్యగమ్యంలోనికి పోవుచున్నారు.

"మరియు పాలు త్రాగు ప్రతివాడును శిశువే గనుక నీతి వాక్య విషయములో అనుభవము లేని వాడై యున్నాడు. వయస్సు వచ్చినవారు అభ్యాసము చేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములను కలిగి యున్నారు. గనుక బలమైన ఆహారము వారికే తగును" (హెబ్రీ 5:13-14). ప్రతి వ్యక్తి ఆత్మీయముగా పెరిగి అభివృద్ధి జెందునట్లు దేవుని వాక్యమును పఠించుట అతని బాధ్యతయై యున్నది.

జ్ఞానయుక్తమైన బోధకునిగా పెరుగక పోవుట వలన ఆత్మీయ మరణము సంభవించును. ఏలయనగా "ఒక సారి వెలిగింపబడి పరలోక సంబంధమైన వరమును రుచిచూచి పరిశుద్ధాత్మలో పాలివారై దేవుని దివ్య వాక్యమును రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయిన వారు , తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువవేయుచు బాహాటముగా ఆయనను అవమాన పరచుచున్నారు" (హెబ్రీ 6:4-6).

మనము రక్షింపబడి యితరులను రక్షించాలని దేవుడు కోరుచున్నారు.

అయితే మనం మన బాధ్యత నిర్వర్తించాలని ఆయన కోరుచున్నారు. "మీరు మందులు కాక విశ్వాసము చేతను ఓర్పు చేతను వాగ్దానములను స్వతంత్రించుకొనిన వారిని పోలినడుచుకొను నట్లుగా మీలో ప్రతి వాడును మీ నిరీక్షణ పరిపూర్ణమగు నిమిత్తము మీరిది వరకు కనుపరచిన ఆసక్తిని తుద మట్టుకు కనుపరచవలెనని అపేక్షించుచున్నాము" (హెబ్రీ 6:11-12).

నీవు బోధకుడవా? ఉపదేశకుడవా? నీవు యితరులకు బోధింపవలసిన వాడవై యుండగా ఇంకొకరు నీకు బోధింపవలసి వచ్చెనా? ఎంతకాలము నుండి నీవు క్రైస్తవుడవై యున్నావు? ఆత్మీయాభివృద్ధికొరకు దేవుని వాక్యాన్ని నీవు ఎంత మట్టుకు పఠించుచున్నావు ? ఆలోచించుకొనుము!

- వెయిన్ బేరియర్

## సంఘములో స్త్రీలు మాట్లాడ వచ్చునా?

(Should women Speak in the Assembly)

కూటములలో క్రమమును గూర్చి చెబు అపోస్తలుడైన పౌలు అన్యభాషలు మాటలాడే వారిని గూర్చి మొదట చెప్పాడు. వారి భాషకు అర్థము చెప్పేవారు లేకపోతే అట్టివారు మౌనులైయుండాలని అతడు బోధించాడు (1 కొరింథీ 14:28). తదుపరి ప్రవక్తలను గూర్చిచెబుతు వారు ఒకరి తరువాత ఇంకొకరు మాటలాడాలని చెప్పాడు (30వ). సమస్తము క్రమముగను, క్షేమాభివృద్ధి కలుగుటకై జరుగ నియ్యుడి యని అతడు బోధించాడు (1కొరింథీ 14: 26,33,40).

ఈ హెచ్చరికలనిస్తు అతడింకా ఇట్లు చెప్పాడు: "స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను. వారు లోబడి యుండవలసిన దేగాని మాటలాడుటకు వారికి సెలవులేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు ఏమైన నేర్చుకొనగోరిన యెడల ఇంట తమ భర్తలనడుగ వలెను; సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము" (1కొరింథీ 14:34-35).

పౌలు మరల తిమోతికి వ్రాయుచు, "స్త్రీలు మౌనముగా ఉండి సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను; స్త్రీ మౌనముగా ఉండ వలసినదేగాని ఉపదేశించుటకైనను, పురుషుని మీద అధికారము చేయుటకైనను అమెకు సెలవియ్యను" అని చెప్పాడు. (1 తిమోతి

2:11,12). తదుపరి రెండు వచనాలలో స్త్రీలు సంఘములో ఎందుకు మౌనముగా యుండాలో, పురుషునిపై అధికారము ఎందుకు చేయకూడదో తెలియజేసాడు: "మొదట ఆదాముని తరువాత హవ్వయు నిర్మింపబడిరికారా? మరియు ఆదాము మోసపరచబడలేదు గాని స్త్రీ మోస గించబడి అపరాధములో పడెను" (1తిమో 14:13-14).

అయితే కొన్ని మతశాఖల సంఘాలలో స్త్రీలు పాస్టర్లుగాను, బిషప్పులుగాను నియమించబడుచున్నారు. దీని సంగతేమిటి? వారు సంఘములో మౌనముగా యుంటారా? వారు సంఘములో పురుషునికి లోబడి యుంటారా? అలాగేమీ యుండరని మనం ఎరుగుదుము. అట్టి స్థానముల నలంకరించు స్త్రీలు దేవుడు నేరుగా యిచ్చిన ఆజ్ఞకు నేరుగా వ్యతిరేకముగా యున్నారు.

దేవుడు మన సృష్టికర్తయని మనం జ్ఞాపకముంచుకోవాలి. పురుషుని స్త్రీని ఆయనే చేసారు. వారియొక్క వ్యక్తిత్వములను గూర్చి, సామర్థ్యములను గూర్చి వారికంటే వారిని చేసిన దేవుడే బాగుగా ఎరుగును. దేవుడు మానవులను సృజించుటయేగాక, వారికి తన చిత్తాన్ని బయలు పర్చారు. తమ జీవితాల్లో దేవుని ఘనపరచాలను కొనేవారు తప్పక ఆయన చిత్తాన్ని బట్టినడుచుకొంటారు.

పరిశుద్ధాత్ముని ద్వారా మరల పౌలు ఇట్లు చెప్పాడు : "ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెను" (1కొరి 11:3). ఈ అధికారక్రమములో ఏదైనా తప్పువున్నదా? దేవుడు క్రీస్తుకు శిరస్సు అన్నప్పుడు ఆయనను కించపరచునని, బానిసగావాడుకొనునని అర్థమా?

ఒకని శరీరముపై శిరస్సుంచబడి యున్నదిగదా, ఆశిరస్సు నా శరీరాని కేమి చేయును? అది శరీరాన్ని సంరక్షించును; ప్రేమించును, శరీరావుసరములను తీర్చును. శిరస్సు యొక్క అర్థమిది. అది శరీరముపై కంట్రోలు కలిగి యుండును. దానిని పర్యవేక్షించును. నడిపించును.

తన శిరస్సును గూర్చి మాట్లాడుచు యేసు, "నేను దానిని మరల తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను; ఇందు వలననే నా తండ్రి నన్ను ప్రేమించు చున్నాడు" అని చెప్పెను (యోహాను 10:17). క్రీస్తు పాపులకొరకు తన ప్రాణము నర్పించాలనేది దేవుని చిత్తము. ఆయన చిత్తానికిలోబడుచు క్రీస్తు తన ప్రాణమర్పించెను. శిరస్సయిన తండ్రి కి లోబడిన వాడాయెను. తండ్రి నన్ను ప్రేమించు చున్నాడు గనుక దీనిని

చేయుచున్నానని ఆయన చెప్పెను.

దేవుడు తన చిత్తప్రకారము పురుషుని స్త్రీకి పైగా యుంచెను. పురుషుడు గృహ యజమాని, శిరస్సు. ఎఫెసీ 5:22; 1 పేతురు 3:1-7 నుండి స్త్రీలు తమ భర్తలకు లోబడియుండాలని మనం గ్రహించుకోగలము. పురుషులైతే తమ భార్యలను ప్రేమించవలెను.

భార్యభర్తకు లోబడి యుండాలని చెప్పబడినను, భర్త తన భార్యను సన్మానించాలని, గౌరవించాలని చెప్పబడినది. ఆమె బలహీనఘటమని దేవుని వాక్యము చెప్పుచున్నప్పుడు ఆమె పురుషుని కంటే హీనమైనదని యర్ధము కాదు. ప్రాముఖ్యతలో ఆమె యేమీ తక్కువకాదు. దేవుడు స్త్రీలను పురుషులను సమానముగానే ప్రేమించుచున్నారు. పునరుత్థానములో వారు దూతల వలెయుందురు. అక్కడ పెండ్లిచేసికొనరు, పెండ్లికియ్య బడరు. (మత్తయి 22:30).

అయితే దేవుడు సృష్టికర్త, ఆయన వారిని స్త్రీనిగాను పురుషునిగాను చేసెను. అందు వలన ఎవరు బలవంతులో ఎవరు బలహీనులో ఆయన ఎరుగును. ఆయన వారిని అట్లు చేసారు. పురుషునికి స్త్రీ అవసరం, స్త్రీకి పురుషుడు అవసరం. దేవుడువారిని భిన్నముగానే చేసారు. పురుషుని కంటే స్త్రీ సహజముగా మృదువైనది. జాలి గలది ప్రేమగలది. ఆమె సులువుగా కరిగిపోతాది, మోసగించబడ్తాది. అపవాదికి ఈ సంగతి తెలును. అందు వలననే హవ్వను మోసగించగలిగింది.

గనుక సంఘములో నైనా గృహములో నైనా వారి వారి బాధ్యతలను దేవుడు స్త్రీ పురుషులకు తెలియ జేసారు. గృహములో స్త్రీ గృహిణి, పురుషుడు శిరస్సు. అతడు తన భార్య పిల్లల సంరక్షణ, భద్రత మొదలగున్నవి చూచుకోవాలి. దేవునిలో వారిని నడిపించాలి.

సంఘములో పురుషులు నాయకత్వము వహించాలి. ఆరాధనలో , వాక్య పరిచర్యలో, ప్రార్థనలలో, పాటలు పాడుటలో, ప్రభురాత్రి భోజన సందర్భములో వారు నాయకత్వము వహించాలి. గాని సంఘములో స్త్రీలు మౌనముగా యుండాలి మాటలాడుటకు వారికి సెలవులేదు. అంటే స్త్రీలు పాటలు పాడరాదని, బైబిలు స్టడిలో పాలుపొంద రాదని దీనియర్థము కాదు. అదంతా వారుపురుషుని నాయకత్వము చొప్పుననే జరిగించాలి.

– సన్నీ దేవిడ్.

# ప్రకటన గ్రంథము
# ఉపదేశ మాలిక
# ఇప్పుడు లభించుచున్నది

200 పేజీలతో అందమైన కవర్‌తో ముద్రించబడి యున్నది.

| | |
|---|---|
| ఒక్కొక్క కాపీ | 50/- రూ॥లు మాత్రమే |
| పోస్టేజీ | 10/- రూ॥లు |

ప్రకటన గ్రంధ ఉపదేశమాలికవలయు వారు దిగువ చిరునామాకు **M.O.** పంపి దానిని పొందవచ్చును.

*Satya Vani*
7-9-35, Sambamurty Street
Kakinada - 533 004
Ph: 0884- 2363722

# సంక్షిప్త వార్తలు

కాకినాడ స్వామినగర్‌లో సెప్టెంబరు 16వ తేదీ బుధవారం బేత సూరిబాబు గారియింటి వద్ద బహిరంగ సువార్త కూటము కృతజ్ఞత కూడిక జరిగెను. సూరిబాబుగారు హైందవ పద్ధతిని వీడి క్రీస్తును వెంబడించుచున్ననాటినుండి దేవుడు చేసిన మేలులు కొరకు కుటుంబసమేతముగా ఆ కూటమును ఏర్పాటు చేసి దేవునిస్తుతించిరి.ఆ సందర్భముగా యేసుక్రీస్తు దేవుని కుమారుడు అనే అంశముపై జాషువా గూటం గారు వాక్యోపదేశముచేసిరి.అన్నిమతస్థుల వారు హాజరైరిసత్యమును గ్రహించుకొనిరి.హాజరైన వారందరికీ సూరిబాబు దంపతులు చక్కటి విందునేర్పాటుచేసిరి.

2009 సెప్టెంబరు 10వ తేదీ గురువారం రామచంద్రపురం కుమ్మరవీధిలో యున్న క్రీస్తు సంఘము నిర్వహించిన స్త్రీల కూటములో సోదరి కబితా గూటం గారు వాక్యపరిచర్య చేసిరి. హాజరైన స్త్రీలందరు ఆమె చెప్పిన వాక్యమును బట్టి ప్రోత్సహించబడిరి.అక్కడ సోదరులు N.ప్రసాద్ గారు,సతీసమేతముగాను,వారి తల్లి గారితోను కలసి స్త్రీల మధ్య మంచి సేవ చేయుచున్నారు.

2009 సెప్టెంబరు 23,24,25 తేదీలలో రామచంద్రపురం మండలం నరసపుటపేటలో సువార్తకూటములు జరిగెను.ఆ కూటములకై స్థానిక సంఘస్తులు వ్యయ ప్రయసలకోర్చి మంచి ఏర్పాట్లు చేసిరి.సోదరులు పి.డి.బిషప్,ఎ.విశ్వేశ్వరరావ్,జాషువాగూటం గార్లు వాక్యపరిచర్య చేసిరి.రెండవ దినమున 5 గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి.సంఘస్తులు చురుకుగా పనిచేసి మూడు దినములు హాజరైన వారికి భోజనములనేర్పాటు చేసిరి.అక్కడ సోదరులుN.ప్రసాద్ గారు(రామచంద్రపురం) మంచిపని చేయుచున్నారు.నరసాపుటపేట క్రీస్తుసంఘమును గూర్చి ప్రార్థించమనవి.

RNI Regd. No. 6997/98
Postal Regd. No. AP/KD-02/2009-2011

To

From:

**SATYA VAKKU**

**P.O. Box 80, Kakinada - 533 001**

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St, Kakinada - 533 004